క్లుప్తంగా

రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో ఫిబ్రవరి 4, 5 తేదీల్లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం భద్రాచలం పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకు సంఘం రాజీలేని పోరాటాల చేస్తుందన్నారు. డివిజన్ కార్యదర్శి శివ ప్రశాంత్, నరేష్, స్వాతి, జగదీష్ , సతీష్, అస్మిత రూప, వినయ్, బబ్లూ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

దమ్మపేట: మండలకేంద్రం దమ్మపేట విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో నేడు (శనివారం) అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటరత్నం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉదయం 9 గంటల నుండి 12 వరకు సరఫరాకు అటంకం కలుగుతుందని, రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

భద్రాచలంఅర్బన్: ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఏర్పడి 50 ఏళ్ల పూర్తి కావడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అసోసియేషన్ కార్యదర్శి చల్లగుళ్ల నాగేశ్వరరావు, సభ్యులు జోగారావు, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి,రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు జగన్నాథ శిందేస్ పుట్టిన రోజు సందర్భంగా మణుగూరు డివిజన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు ముత్తంశెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శి సంకా రాధశ్యామ్ గుప్తా, కోశాధికారి బొగ్గవరపు సత్యనారాయణ, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

మణుగూరు రూరల్: బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ కార్యకర్త పని చేయాలని పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని గుట్టమల్లారంలో జరిగిన గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కొండ్రు మల్లేష్, ఉపాధ్యక్షుడిగా పిట్ట రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా బానోత్ సత్యంబాబు, సహాయ కార్యదర్శిగా మల్లెల రామయ్య, కోశాధికారిగా కారం ముత్తయ్యలతో పాటు 12మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, నాయకులు కృష్ణ, ఆవుల నర్సింహరావు, కణితి బాబురావు, పాపారావు, వెంకట్రావు, చారి పాల్గొన్నారు.

నివాళి

ములకలపల్లి: కలెక్టరేట్‌లో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న మండలంలోని పొగళ్లపల్లి గ్రామానికి చెందిన పి.లక్ష్మయ్య మృతిచెందగా శుక్రవారం పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.30 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. నివాళులర్పించిన వారిలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా మైనార్టీ ఆఫీసర్ సంజీవరావు, తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, గిర్దావార్‌లు భద్రు, సత్యావతి, సిబ్బంది నామా అనిల్‌కుమార్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాంరవి, ఎస్‌కె. మస్తాన్, శ్రీను, బాలాజీ, రాంబాబు, రమేష్ కిషన్ తదితరులు ఉన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

గుండాల: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఫిబ్రవరి 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్లను న్యూడెమోక్రసీ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. కొమరం సీతారాములు, మండల కార్యదర్శి అరెం నరేష్, ఆలిండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, కృష్ణ, వెంకన్న, ఉపేందర్, లాలు, శ్రీను, మాదాల అశోక్ పాల్గొన్నారు.

రెండు పూటలా భగీరథ నీరు అందించాలి

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి జాతర సమయంలో రోజు రెండు పూటలా మిషన్ భగీరథ నీరు అందించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి 3 నుంచి 11 వరకు జాతర జరుగనున్న నేపథ్యంలో నీరు అందించాలని కోరారు. మాజీ సర్పంచ్ మడి రాజేష్, హుస్సేన్ అహ్మద్, సారిపల్లి త్రినాథ్, రవీంద్ర కుమార్, దల్లి వేణు, బుక్య బాలాజీ, బాబురావు ఉన్నారు.



భౌ..పెడుతున్నాయి..

గ్రామాల్లో వీధి కుక్కల స్వైరవిహారం

- రోడ్లపైకి రావాలంటే జంకుతున్న జనం
- వాహనదారులకూ తప్పని తిప్పలు



బయ్యారంలో గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు

పినపాక: గ్రామాల్లో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వాహనదారులు, ఉదయం పూట విద్యార్థులు చేసే వ్యక్తులు, బయటికి రావాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నియంత్రించేవారు, పట్టించుకునే వారు లేకపోవడంతో గ్రామాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నియంత్రణకు చర్యలు..

పంచాయతీల కుక్కలు ఎక్కువగా ఉన్న ఎంతో పంచాయతీ అధికారులు నియంత్రణకు చర్యలు చేపట్టిన అవి శూన్యంగానే కనిపిస్తున్నాయి. వాటిని చంపితే కఠిన చర్యలు కాబట్టి పంచాయతీ అధికారులు కుటుంబ నియంత్రణకు పలు ఇంజక్షన్లు, టీకాలు వేస్తున్న ఉత్పత్తి ఆగడం లేదు. సిబ్బంది బంధించి దూరంలోని అడవుల్లో వదిలిపెట్టిన అవి మళ్లి గ్రామాల్లోని తిరుగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నాయి.

జాగింగ్‌కు వెళ్లాలంటే భయం వేస్తుంది

ఉదయం ఒంటరిగా జాగింగ్‌కి వెళ్లాలంటే భయం వేస్తుంది. గుంపులు గుంపులుగా కుక్కలు రోడ్లపై ఉండడం ఒంటరిగా ఉంటే దాడి చేయడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారుల స్పందించి నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– రాకేష్ రెడ్డి, బయ్యారం

నియంత్రణ చర్యలు చేపడుతున్నాం

మండలంలో కుక్కలు నియంత్రించడానికి మండల పరిషత్ తరపున చర్యలు చేపడుతున్నాం. వాటిని చంపటానికి చట్టం లేదు కాబట్టి కుటుంబ నియంత్రణకు ప్రత్యేకంగా టీకాలు, ఇంజక్షన్లు వాడుతున్నాం. పంచాయతీ సిబ్బందితో మరీ ఎక్కువగా ఉన్న పంచాయతీలో కుక్కలను బంధించి దూరంగా అడవుల్లో వదిలిపెడుతున్నాం.

– వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ, పినపాక

ఇటీవల జరిగిన ఘటనలు..

- వెల్చద్‌పల్లిలో ఇంటి బయట ఆడుతున్న ఆరేళ్ల చిన్నపిల్లవాడిని కుక్కలు దాడిచేశాయి.
- బయ్యారం నుండి సీతంపేట వైపు బైక్‌పై వ్యక్తి వెళ్తుండగా బైక్‌కు కుక్క అడ్డురావడంతో జారిపడి తీవ్ర గాయాలయ్యాయి.
- బయ్యారం గ్రామంలో స్కూల్ నుండి పిల్లవాడిని వెళ్తున్న క్రమంలో కుక్క అడ్డురావడంతో ద్విచక్రవాహనంపై నుంచి పడి తండ్రీకొడుకులకు గాయాలయ్యాయి.
- ఉదయం పూట జాగింగ్ కోసం బయ్యారం క్రాస్ రోడ్డుకు వస్తున్న వ్యక్తిపై కుక్క దాడి చేసింది.
- కరకగూడెం గ్రామ శివారులో అరుగురుపై ఒకేసారి కుక్క దాడి చేసింది.

భద్రతా నియమాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

మణుగూరు రూరల్: రోడ్డు భద్రతా నియమాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని మణుగూరు డీఎస్పీ వంగ రవీందరెడ్డి తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని డీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో వివిధ కళాశాలల విద్యార్థులకు మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలను నడపడం చట్టవిరుద్ధమని, రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, అతివేగంగా, మద్యం సేవించి వాహనాలను నడపడం వంటివి చేయకూడదన్నారు. ఎవరైనా ప్రమాదాల బారిన పడినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సీఐ సతీష్‌కుమార్, ఎస్సైలు మేడ ప్రసాద్, రంజిత్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి



ధర్నా చేస్తున్న మహిళలు

చండ్రుగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ ఇవ్వాలని సీపీఎం పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓ బయ్యారపు అశోక్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు పెద్దిని వేణు, ఐలూరి రామిరెడ్డి, రాయి రాజా, విప్పర్ల వెంకటేశ్వర్లు, వీరభద్రం, వెంకటాచారి, దాసరి సీతారాములు పాల్గొన్నారు.

మహిళల ధర్నా..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని తిప్పనపల్లి గ్రామంలోని దళితవాడకు చెందిన మహిళలు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఎంపీడీఓ బయ్యారపు అశోక్‌కు వినతిపత్రం అందించారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దుమ్ముగూడెం: అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాలను అందించాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. తూరుబాక జీపీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ముత్యాలరావు, మల్లారెడ్డి, సత్యనారాయణ, పోతురాజు, రేవతి పాల్గొన్నారు.

అర్హులకు అన్యాయం..

చర్ల: ఇటీవల నిర్వహించిన సర్వే సక్రమంగా చేయకపోవడంతోనే అర్హులైన వారికి సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు లేకుండా అయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు అన్నారు. మండల కేంద్రమైన చర్లలో నిర్వహించిన గ్రామసభ అనంతరం ఆయన మాట్లాడారు.

జాక్టో ఆధ్వర్యంలో సమావేశం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం టెంపుల్ ప్రాంతంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జాక్టో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జాక్టో బాధ్యులు కోరారు. చైర్మన్ సదానంద్ గౌడ్, జాక్టో సెక్రటరీ జనరల్ కృష్ణుడు, ట్రెజరర్ హేమచంద్రుడు, ప్రచార కార్యదర్శి అబ్దుల్లా, సలహాదారు పర్వత రెడ్డి, కో చైర్మన్ అంజయ్య, జయబాబు, రాములు, సర్వేశ్వరరావు, దానయ్య, విఠల్, కృష్ణ ఉన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి

మణుగూరు రూరల్: క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ సునీల్ అన్నారు. మండల పరిధిలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామమైన పెద్దిపల్లిలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. అనంతరం క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ వీరస్వామి, వైద్యసిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, వెంకటమ్మ, ఉపేందర్, ప్రేమ్, రోజా, పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: క్షయా వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ పావనిరెడ్డి, పీపీఎం ఏసీఎస్ఎం సమన్వయ కర్త సోమయ్య మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలి

అశ్వారావుపేట: వీవోఏల సమస్యలు పరిష్కరించాలని నియోజకవర్గ వీవోఏల జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక సత్యసాయి కల్యాణమండపంలో వీఓఏల సమావేశం నిర్వహించారు. పవన్, వీవోల మండలాల అధ్యక్షులు దాసరి రేవతి, ధనలక్ష్మి, అమీనా, కమలకుమారి పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో అవగాహన

ములకలపల్లి: జేవీవీ ఆధ్వర్యంలో శుక్రవారం డార్విన్ జీవ పరిణామ సిద్ధాంత ప్రచారోద్యమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం పోస్టర్లు ఆవిష్కరించారు. జిల్లా కమిటీ సభ్యుడు అర్వపల్లి సత్యనారాయణ, హెచ్‌ఎం లత, టీచర్ కృష్ణ, మండల కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

అశ్వారావుపేట: అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను అధ్యక్షులు దూపకుంట్ల దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ ప్రభాకర్‌రెడ్డి సందర్శన సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక అమ్మ సేవా సదనంలో అన్నదానం నిర్వహించారు. వినాయకపురం చిలకలకగండి ముత్యాలమ్మ ఆలయం వద్ద గోశాలను ప్రారంభించారు. నందిపాడులో దుప్పట్లు పంపిణీ చేశారు. సీహెచ్ శివప్రసాద్, బాలయ్య, మందపాటి ప్రభాకర్‌రెడ్డి, రమేష్, సూర్యప్రకాశ్, కొఠారు చలపతి, కోటగిరి సీతారామస్వామి,



గోశాలను ప్రారంభిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

కోటగిరి మోహన్‌రావు, శీమకుర్తి వెంకటేశ్వరరావు, జూపల్లి బ్రహ్మానందరావు, బలుమూరి సురేష్, చక్రధర్‌రావు, సుంకవల్లి వీరభద్రరావు, సుబ్రమణ్యం, కంచర్ల రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆర్టీసీ



చెత్తను తొలగిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

అశ్వారావుపేట: అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛ ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం డంపింగ్‌యార్డులా ఉండి దుర్వాసన వెదజల్లుతుండటంతో కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు బస్టాండ్ ప్రాంగణంలో చెత్తను, వ్యర్థాలను తొలగించారు.

ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే..

మణుగూరు టౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో విధులు నిర్వర్తిస్తూ పనిలో నిబద్ధతతో వృత్తి నైపుణ్యత చూపుతూ అంకిత భావంతో పనిచేస్తున్న ఏరియా ఉద్యోగులను గణతంత్ర వేడుకల సందర్భంగా సత్కరించేందుకు ఎంపిక చేసినట్లు ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ సింగరేణియన్‌గా షేక్ ఖాదర్‌బాబు, ఉత్తమ ఉద్యోగులుగా దొమ్మెటి పూర్ణచందర్‌రావు, వజ్రాల శివ కోటాచారి, గూడూరు అనిల్‌కుమార్, కుడిపూడి శ్రీనివాస్, గుండి నర్సింహారావు, కె.వెంకటేశ్వర్లు ఎంపికైనట్లు తెలిపారు. వీరు 26న భద్రాద్రి స్టేడియంలో జరిగే గణతంత్ర దినోత్సవం వేడుకల్లో బహుమతులు అందుకుంటారన్నారు.

వేతనాలు చెల్లించకుంటే సమ్మె తప్పదు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, ఉద్యోగులు కార్మికులకు కావాల్సిన వేతనాలను ఫిబ్రవరి 1 నాటికి విడుదల చేయకపోతే 2 నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగుతామని సంఘం పట్టణ కన్వీనర్ ఎంబి.నర్సారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో కార్మికుల వేతనాల విడుదలకు ఆస్పత్రి ఆర్ఎంఓ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రమా, రమణ, కృష్ణ, రమేష్, నాగరాజు, రమణమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి

గుండాల : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను పరిష్కరించాలని నవచైతన్య యువజన సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రధానమైన సమస్యలను ఆయనకు వివరించారు. డీఎంహెచ్‌ఓతో ఫోన్‌లో మాట్లాడి స్టాఫ్ నర్సులను వెంటనే కేటాయించాలని, పూర్తిస్థాయిలో మందులను అందుబాటులో ఉంచాలని, పోస్టుమార్టం, మార్చురి, ప్రెగ్నెన్సీ స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. యూత్ బొబ్బిలి నగేష్, ఉపేందర్, వినయ్‌కుమార్, సంతోష్, మాటూరి అశోక్, ఉదయ్, ఆజాద్, వాగబోయిన రమేష్, ఎల్లయ్య, షాహిద్, గడ్డం శీను పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మణుగూరు టౌన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ వార్డుల్లో, పంచాయతీ పరిధి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలకు ప్రజలకు సహకరించాలని, లబ్ధిదారుల జాబితాలో ఎవరైనా పేర్లు రాకపోతే అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలపరిధిలోని రాచన్నగూడెం జీపీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభ సాదాసీదాగా సాగింది. ఎంపీఓ లక్ష్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. నాయకులు పోతు గంటి లక్ష్మణ్, కల్లూరి కిషోర్, కొర్సా గణపతి, కుంజా కృష్ణ పాల్గొన్నారు.



ములకలపల్లి: అధికారులతో వాగ్వాదం

అంబేడ్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ

మణుగూరు టౌన్: మండలంలోని గుట్టమల్లారం పంచాయతీలోని రైతువేదిక వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఏరియా జీఎం దుర్గం రామచందర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు, ఏరియా ఎస్వోటు జీఎం డి.శ్యాం సుందర్, ఎస్.రమేష్, అధికారులు పాల్గొన్నారు.

ఎంపికలో అవకతవకలు

ములకలపల్లి: గ్రామసభల్లో అర్హులకు మొండిచేయి చూపారని, లబ్ధిదారుల ఎంపికల్లో పూర్తిగా అవకతవకలు చోటు చేసుకున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు. ములకలపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శనగపాటి సీతారాములు, మెహరమణి, పుష్పాల చందర్‌రావు, కొమరయ్య, హనుమంతు, కోండ్రు సుందర్‌రావు, బైటి రాజేశ్, వెంకన్న, సాయి ఉన్నారు.

సంక్షేమం అందజేయాలి

దమ్మపేట: అర్హత కల నిరుపేదలకు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అందజేయాలని సీపీఎం జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం పార్టీ కార్యవర్గ సమావేశంలో కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడగా నాయకులు పిట్టల అర్జున్, దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, రావుల శోభన్‌బాబు, పిల్లి నాయుడు, కొప్పుల శ్రీను పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకూ సేవలు

చండ్రుగొండ : భారత ప్రభుత్వ రంగసంస్థ బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తున్నట్లు సంస్థ ఏజీఎం సుభాష్ తెలిపారు. మండలంలోని రావికంపాడు గ్రామంలో శుక్రవారం ఇంటర్నెట్ సేవలను ఆయన ప్రారంభించారు. సంస్థ జేటీఓ సందీప్, ఓఎస్ శివరాంజి, జేఈ జయపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు..



మాట్లాడుతున్న నాయకులు

అశ్వాపురం: అర్హులైన ప్రతీ ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. అర్హులను ఎంపిక చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు బురద జల్లే ప్రయత్నం సరికాదన్నారు. గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బట్టా సత్యనారాయణ, యక్కటి సత్యనారాయణరెడ్డి, ఆవుల రవి, వెంకన్న, వీరభద్రం, ప్రతాపరెడ్డి, వీరభద్రారెడ్డి,నరసింహారావు, నరేష్ పాల్గొన్నారు.

ఎంపీ జన్మదిన వేడుకలు



పండ్లు పంపిణీ చేస్తున్న సంఘం నాయకులు

దమ్మపేట: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను శుక్రవారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు దమ్మపేట ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సంఘం కార్యాలయంలో కేక్ కట్ చేశారు. సంఘం మండల అధ్యక్షుడు చిన్నశెట్టి సత్యనారాయణ, పిచ్చయ్య, సుమన్, వెంకట్, కోటి, గవర రాము, కోదూరు కృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపు కోసమే గ్రామసభలు

దుమ్ముగూడెం: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసమే మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ జానీ పాషా విమర్శించారు. శుక్రవారం లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రేషన్‌కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరంటూ దరఖాస్తులు తీసుకుంటూ కాలయాపన చేస్తోందన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని ఈ వ్యతిరేకత స్థానిక ఎన్నికల్లో ఓటుతో మీకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని హెచ్చరించారు. మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, బొల్లి వెంకట్రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా డ్రైవర్స్ డే

భద్రాచలంఅర్బన్: భద్రాచలం డిపో నందు డ్రైవర్స్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 24 ఏళ్లగా ఎలాంటి ప్రమాద జరగకుండా ఉద్యోగం చేస్తున్న డ్రైవర్ ఎస్‌కె.మహబూబ్‌ను డీఎం తిరుపతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నన్నపనేని మెమోరియల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విధులకు హాజరైన డ్రైవర్లకు పుష్పం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు, అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, స్టేషన్ మేనేజర్ వీరవెంకన్న, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

మావోలకు సాయపడొద్దు

గుండాల: మారుమూల ఏజెన్సీ గ్రామాల్లోకి మావోయిస్టులు వచ్చినట్లయితే వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించొద్దని వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. ఆళ్లపల్లి మండలం సింగారం గ్రామంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలకు వచ్చి పోయే అధికారులకు స్థానికులు సహకరించాలని అభివృద్ధి చేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులకు నిత్యవసర సరుకులు, దోమతెరలు దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్ల అందజేశారు. ఎస్సై రతీష్, ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి వైద్యాధికారులు సంఘమిత్ర శరత్చంద్ర ఉన్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



భద్రాచలంఅర్బన్: అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి శివనాయక్



మణుగూరు రూరల్ : మాట్లాడుతున్న సూరిరెడ్డి

భద్రాచలంఅర్బన్: చిన్నతనం నుంచి ఆడపిల్లలు చాలా ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎదుగుతుంటారని, ఈ తరుణంలో శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయమూర్తి శివనాయక్ సూచించారు. నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా ఆధ్వర్యంలో శుక్రవారం గవర్నమెంట్ ట్రైబల్ ఆశ్రమ హాస్టల్ నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం శివనాయక్ వసతిగృహాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారమే విద్యార్థినులకు భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సాధనపల్లి సతీష్, సంధ్య, వెంకటేశ్వర్లు, విద్యాధరి, చైల్డ్ డెవలప్‌మెంట్ సొసైటీ సీడీపీఓ జ్యోతి, పట్టణ సీఐ రమేష్, స్కూలు ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : విద్యార్థినులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని మణుగూరు ప్రథమశ్రేణి కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా లంకమల్లారంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను, స్టోర్‌ను, కిచెన్‌షెడ్, భోజనాన్ని, తరగతి గదులను పరిశీలించి సిబ్బంది సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, న్యాయవాదులు విజయ్‌రావు, భాస్కర్‌రావు, పద్మావతి, సాయి మోహన్, కోర్టు సూపరింటెండెంట్ సిద్దార్థ శంకర్, సిబ్బంది శ్రీకర్, కోర్టు కానిస్టేబుళ్లు బుచ్చిబాబు, కిషోర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ వీ.స్పందన, దీప్తి, అరుణ, గోపాల్, సుధారాణి పాల్గొన్నారు.